# మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

- నారాయణపూర్ జిల్లాలో స్వాధీనం
- దండకారణ్యంలో ఆపరేషన్ క్లీన్ బస్తర్

02




# జర్నలిస్టులకు హైకోర్టు ఊరట

- ఏప్రిల్ 30 వరకు ప్రస్తుత అక్రిడిటేషన్ వర్తింపు
- జీవోలు 252, 103పై ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పిటిషన్
- వాటితో జర్నలిస్టులకు అన్యాయమని వాదించిన అడ్వొకేట్

02


సంపుటి :02 | సంచిక :316 | పేజీలు :06 | www.aksharadarbar.com

అక్షర దర్బార్

Voice of the People

వెల ₹5

గురువారం 26, ఫిబ్రవరి 2026




## లోటుపాట్లకు తావుండొద్దు

- గోదావరి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- అధికారులతో కలిసి అభివృద్ధి పనులపై సమీక్ష

05

# జాడ లేని ఈ-నామ్ 2.0

- రెండో రోజూ అదే మొరాయింపు
- ఆన్‌లైన్ విక్రయాలకు తీవ్ర అంతరాయం
- మార్కెట్‌కు సరకు తెచ్చిన రైతులకు ఇబ్బందులు

05



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ-నామ్ 2.0 నూతన వెర్షన్ సాఫ్ట్‌వేర్ లోపాలు రైతులను ఇక్కట్ల పాలు చేస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రధాన వ్యవసాయ మార్కెట్లయిన వరంగల్ ఎనుమాముల, కేసముద్రం, మహబూబాబాద్‌లలో వరుసగా రెండో రోజు కూడా ఆన్‌లైన్ కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయి. సాంకేతిక సమస్యల కారణంగా డిజిటల్ విధానం స్తంభించిపోవడంతో వ్యాపారులు పంట ఉత్పత్తులను కొనడానికి వెనుకంజ వేశారు. ప్రభుత్వం ముందస్తు అవగాహన లేకుండా పాత 1.0 వెర్షన్‌ను తొలగించి కొత్త విధానాన్ని అమలులోకి తేవడం విమర్శలకు దారితీస్తోంది.

–అక్షరదర్బార్, మహబూబాబాద్

# అదాలత్‌లో బాంబు కలకలం

- ఉరుకులు పరుగులు పెట్టిన న్యాయవాదులు, కక్షిదారులు

05



- హనుమకొండ కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్
- జనగామ కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా
- మహబూబాబాద్ కలెక్టర్ గా స్నేహ శబరీష్
- జిల్లాలో అరుదైన సందర్భం.. జిల్లా ఎస్పీ శబరీశ్ కలెక్టర్ భర్త
- ఒకరు జిల్లా పాలన అధికారి.. ఒకరు పోలీస్ భాస్
- మరోవైపు.. ఆ జిల్లా కలెక్టర్ బదిలీ అయినందుకు సంబురాలు
- -సదరు కలెక్టర్ పాలన పట్టించుకోలేదని ఆరోపణలు

# మూడు జిల్లాలకు కొత్త పాలన అధికారులు

02

## ముగ్గురు ఐఏఎస్‌లు.. యువ అధికారులే!



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

మున్సిపల్ ఎన్నికలు ముగిసిన రాష్ట్రప్రభుత్వ పాలనా పరంగా కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 45 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా హనుమకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలకు నూతన కలెక్టర్లు బాధ్యతలు చేపట్టనున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా చాహత్ బాజ్ పాయ్, జనగామ జిల్లా కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝా, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్ నియమితులయ్యారు. అనుభవజ్ఞులైన ఈ యువ ఐఏఎస్ అధికారులు తమకు కేటాయించిన జిల్లాల్లో అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పరుగులు తీస్తారని ప్రభుత్వం ఆశిస్తోంది.

- అక్షరదర్బార్, వరంగల్



హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## చురుకైన ఐఏఎస్ చాహత్

హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టనున్న చాహత్ బాజ్ పాయ్ 2019 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారిణి. గతంలో ఆమె కరీంనగర్ జిల్లాలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా సేవలందించారు. అక్కడ పనిచేసిన కాలంలో పారిశుద్ధ్యం, వైకుంఠధామాలు, పల్లె ప్రగతి వంటి కార్యక్రమాల అమలులో ఆమె విశేష ప్రతిభ కనబరిచారు. పరిపాలనలో చురుకైన అధికారిణిగా గుర్తింపు పొందిన చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ వంటి కీలక జిల్లాలో విద్యా, ఆరోగ్య రంగాలతో పాటు పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం ఉంది.

## స్నేహకు 'మున్సిపల్'పై పట్టు

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్న స్నేహ శబరీష్ 2017 బ్యాచ్ ఐఏఎస్ అధికారిణి. కేరళకు చెందిన ఆమె గతంలో నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేసి పట్టణ సుందరీకరణ, మౌలిక వసతుల కల్పనలో మంచి మార్కులు సాధించారు. అంతకుముందు ఖమ్మం జిల్లాలో అదనపు కలెక్టర్ గా పనిచేసిన సమయంలో గిరిజన ప్రాంతాల సమస్యలపై ఆమెకు గట్టి పట్టు ఏర్పడింది. గిరిజన ప్రాబల్యం ఎక్కువగా ఉన్న మహబూబాబాద్ జిల్లాలో విద్య, వైద్యం, గిరిజన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో ఆమె అనుభవం జిల్లాకు ఎంతో ఉపయోగపడనుంది. ఈ ముగ్గురు అధికారుల నియామకంతో ఆయా జిల్లాల్లో పాలన మరింత వేగవంతం కానుంది.

## ఫీల్డ్ ఆఫీసర్ గా సందీప్ కు గుర్తింపు

జనగామ జిల్లా కలెక్టర్ గా నియమితులైన సందీప్ కుమార్ ఝా 2014 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి. బీహార్ రాష్ట్రానికి చెందిన ఈయన గతంలో పలు కీలక బాధ్యతల్లో తన ముద్ర వేశారు. ముఖ్యంగా ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా, ఆపై సిద్దిపేట అదనపు కలెక్టర్ గా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గా కూడా ఆయన అనుభవం గడించారు. క్షేత్రస్థాయి సమస్యలపై అవగాహన ఉన్న అధికారిగా సందీప్ కుమార్ ఝాకు పేరుంది. జనగామ జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంపై ఆయన దృష్టి సారించే అవకాశం కనిపిస్తోంది.

# మూడు జిల్లాలకు కొత్త పాలనాధికారులు

- హనుమకొండ కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్
- జనగామ కలెక్టర్ గా సందీప్ కుమార్ ఝా
- మహబూబాబాద్ కలెక్టర్ గా స్నేహ శబరీష్
- జిల్లాలో అరుదైన సందర్భం.. జిల్లా ఎస్పీ శబరీశ్ కలెక్టర్ భర్త
- ఒకరు జిల్లా పాలన అధికారి.. ఒకరు పోలీస్ భాస్
- మరోవైపు.. ఆ జిల్లా కలెక్టర్ బదిలీ అయినందుకు సంబురాలు
- సదరు కలెక్టర్ పాలన పట్టించుకోలేదని ఆరోపణలు

## ముగ్గురు ఐఏఎస్‌లు.. యువ అధికారులే!

అక్షరదర్బార్, వరంగల్ :
మున్సిపల్ ఎన్నికలు ముగిసిన రాష్ట్రప్రభుత్వ పాలనా పరంగా కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 45 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిలో భాగంగా హనుమకొండ, జనగామ, మహబూబాబాద్ జిల్లాలకు నూతన కలెక్టర్లు బాధ్యతలు చేపట్టనున్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా చాహత్ బాజ్ పాయ్, జనగామ జిల్లా కలెక్టర్‌గా సందీప్ కుమార్ ఝా, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌గా స్నేహ శబరీష్ నియమితులయ్యారు. అనుభవజ్ఞులైన ఈ యువ ఐఏఎస్ అధికారులు తమకు కేటాయించిన జిల్లాల్లో అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను పరుగులు తీస్తారని ప్రభుత్వం ఆశిస్తోంది.

### - కలెక్టర్ బదిలీపై మానుకోటలో సంబురాలు

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బదిలీ కావడం స్థానికంగా పేను సంచలనంగా మారింది. ఆయన బదిలీ వార్త వెలువడగానే జిల్లాలోని గిరిజన, బీసీ సంఘాల నేతలు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. సదరు కలెక్టర్ తన హయాంలో జిల్లాను అన్ని విధాలుగా నాశనం చేశారని, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపిస్తూ స్థానికులు టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. పరిపాలనలో ఆయన అనుసరించిన తీరుపై తీవ్ర వ్యతిరేకత ఉండటమే ఈ సంబరాలకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆయనను బదిలీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ఈ నిర్ణయం జిల్లా అభివృద్ధికి మేలు చేకూరుస్తుందని స్థానిక సంఘాల నేతలు అభిప్రాయపడ్డారు.

## జిల్లా సారథులుగా భార్యాభర్తలు

మహబూబాబాద్ జిల్లా పాలనలో ఒక అరుదైన, అందమైన అధ్యాయం మొదలైంది. సాధారణంగా ఒకే జిల్లాలో భార్యాభర్తలు కీలక పోస్టుల్లో ఉండటం అరుదుగా జరుగుతుంటుంది. కానీ, మానుకోట జిల్లాలో ఇప్పుడు జిల్లా పాలనా యంత్రాంగం (సివిల్), పోలీస్ యంత్రాంగం రెండూ ఒకే ఇంటికి చేరడం విశేషం. కలెక్టర్ గా స్నేహ శబరీష్ బాధ్యతలు చేపట్టనుండగా, ఆమె భర్త డాక్టర్ శబరీష్ ఇప్పటికే ఇక్కడ ఎస్పీగా విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతను భర్త చూస్తుంటే, అదే జిల్లా సమగ్ర అభివృద్ధి బాధ్యతను భార్య చేపట్టబోతున్నారు. జిల్లా సారథులుగా దంపతులు నియమితులు కావడం మానుకోట జిల్లా ఏర్పడిన ఈ దశాబ్ద కాలంలో ఇదే ప్రథమం. జిల్లా పరిపాలనలో దంపతులే బాస్ కావడంతో సమన్వయం మరింత సులభమవుతుందని, జిల్లా అభివృద్ధిలో సరికొత్త ఒరవడి మొదలవుతుందని స్థానికులు భావిస్తున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ హోదాలో భార్యాభర్తలు జిల్లాను నడిపించడం అటు అధికార యంత్రాంగంలోనూ, ఇటు ప్రజల్లోనూ ఆసక్తికర చర్చకు దారితీసింది. శాంతిభద్రతలు, అభివృద్ధి ఒకే తాటిపై నడిచే ఈ 'జంట' పాలన మానుకోట జిల్లాను ఏ మేరకు ప్రగతి పథంలో నడిపిస్తుందో చూడాలి.

# జర్నలిస్టులకు హైకోర్టు ఊరట

- ఏప్రిల్ 30 వరకు ప్రస్తుత అక్రిడిటేషన్ వర్తింపు
- జీవోలు 252, 103పై ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ పిటిషన్
- వాటితో జర్నలిస్టులకు అన్యాయమని వాదించిన అడ్వొకేట్

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు హైకోర్టులో భారీ ఊరట లభించింది. అక్రిడిటేషన్ కార్డుల నిబంధనల మార్పులపై తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం, ప్రస్తుత కార్డుల గడువును 2026 ఏప్రిల్ 30 వరకు కొనసాగించాలని ఆదేశించింది. జీఓ 252, సవరించిన జీఓ 103 వల్ల జర్నలిస్టుల వృత్తి కార్యకలాపాలు, సదుపాయాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని ఫెడరేషన్ తరఫు న్యాయవాది బర్కత్ అలీ ఖాన్ వాదనలు వినిపించారు. విచారణ సందర్భంగా స్పెషల్ అడ్వకేట్ జనరల్ స్పందిస్తూ, జర్నలిస్టుల వృత్తికి ఆటంకం కలగకుండా ఉండేందుకు తాత్కాలికంగా రెండు నెలల పాటు గడువు పొడిగిస్తున్నట్లు కోర్టుకు తెలిపారు. ప్రభుత్వ వాదనలను రికార్డులోకి తీసుకున్న హైకోర్టు, ప్రస్తుత అక్రిడిటేషన్ కార్డులు ఏప్రిల్ చివరి వరకు చెల్లుబాటు అవుతాయని స్పష్టం చేస్తూ తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ లోపు జీఓలపై లేవనెత్తిన అభ్యంతరాలపై పూర్తిస్థాయి వివరణ సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మధ్యంతర ఉత్తర్వుల వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు ప్రభుత్వ కార్యక్రమాలు, సౌకర్యాలను ఎలాంటి అంతరాయం లేకుండా పొందవచ్చని ఫెడరేషన్ పేర్కొంది. గడువు పొడిగింపును స్వాగతించిన ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ ఘౌస్ ముహియుద్దీన్, ఇది తాత్కాలిక ఊరట మాత్రమేనని పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్

### - ఇద్దరు మావోయిస్టులు మృతి

అక్షరదర్బార్, రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్ లోని బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నది అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు నక్సలైట్లు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా బలగాలు చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా ఈ ఘటన చోటుచేసుకుంది. అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతుండగా మావోయిస్టులు తారసపడడంతో ఇరు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఘటనా స్థలాన్ని గాలించిన భద్రతా బలగాలు ఇద్దరు మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. మృతులు యూనిఫాం ధరించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఘటన జరిగిన ప్రదేశం నుంచి ఒక్కొక్కటి చొప్పున ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, 12 బోర్ రైఫిల్స్‌తో పాటు భారీగా పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు బీజాపూర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ వెల్లడించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో భద్రతా బలగాల గాలింపు చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. మృతి చెందిన మావోయిస్టుల వివరాలను సేకరిస్తున్నామని, వారి గుర్తింపు కార్డులు లేదా ఇతర ఆధారాల ద్వారా పూర్తి వివరాలు సేకరించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్చి 31 గడువు సమీపిస్తున్న తరుణంలో బస్తర్ డివిజన్‌లో బలగాలు తమ ఆపరేషన్లను ముమ్మరం చేశాయి.

# మావోయిస్టుల భారీ డంప్ స్వాధీనం

- నారాయణపూర్ జిల్లాలో గుర్తింపు
- దండకారణ్యంలో ఆపరేషన్ క్లీన్ బస్తర్

అక్షరదర్బార్, రాయ్‌పూర్ : దేశంలోనే అత్యంత మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన బస్తర్ డివిజన్‌లో నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాలు వేగవంతమయ్యాయి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మావోయిస్టు ప్రభావిత ఏడు జిల్లాల జాబితాలో బస్తర్ డివిజన్‌లోని బీజాపూర్, సుక్మా, దంతేవాడ, కాంకేర్, నారాయణపూర్ జిల్లాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నక్సల్స్ నిర్మూలనే లక్ష్యంగా భద్రతా బలగాలు "ఆపరేషన్ క్లీన్ బస్తర్" పేరిట ముమ్మరంగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా గురువారం నారాయణపూర్ జిల్లాలో భద్రతా బలగాలకు పెద్ద విజయం లభించింది. జిల్లాలోని కుమురాడి కొండల్లో ఉన్న నక్సల్స్ స్థావరాన్ని బలగాలు గుర్తించి, అక్కడ దాచి ఉంచిన భారీ డంపును స్వాధీనం చేసుకున్నాయి. ఈ డంప్ నుంచి భారీ మొత్తంలో పేలుడు పదార్థాలను మరియు ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) 53వ బెటాలియన్, సీఓబీ మండోరా బలగాలు సంయుక్తంగా ఏరియా డామినేషన్ కోసం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఈ భారీ డంప్ బయటపడింది. ఈ ఆపరేషన్ వల్ల మావోయిస్టుల వ్యూహాలకు పెద్ద దెబ్బ తగిలినట్లయింది.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఆర్ఓ వాటర్ ప్లాంట్, సీసీ రోడ్ నిర్మాణం
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



అక్షర దర్బార్, పరకాల: పరకాల వ్యవసాయ మార్కెట్‌లో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. మార్కెట్ యార్డులో ఆర్ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణంతో పాటు 5,000 మెట్రిక్ టన్నుల గోదాం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మౌలిక వసతుల మెరుగుదల ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. మార్కెట్‌కు వచ్చే రైతులు, కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గోదాం పరిస రాల్లో రవాణా సౌలభ్యం కోసం సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.మార్కెట్ యార్డు అభివృద్ధితో రైతులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ బాధ్యతల స్వీకరణ



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, పలువురు జిల్లా అధికారులు, తహసీల్దార్లు నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, హనుమకొండ కలెక్టర్ గా పని చేసిన స్నేహ శబరిష్ బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు వెళ్ళగా జీడబ్ల్యూ ఎంసీ కమిషనర్ గా ఉన్న చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు.

## ఇటుక బట్టీలను గ్రామానికి దూరంగా తరలించాలి

**: ఎల్ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు భూక్య రామ్మూర్తి నాయక్**




అక్షరదర్బార్,మరిపెడ : మండల కేంద్రం చుట్టు పక్కల ఉన్న ఇటుక బట్టీల వల్ల వెలువడే కాలుష్యం నుండి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడా లని డిమాండ్ చేస్తూ, లంబాడి హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య రామ్మూర్తి నాయక్ గురువారం మరిపెడ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి సమీపంలో ఏర్పాటు చేసిన ఇటుక బట్టీల నుంచి వచ్చే పొగ వల్ల ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బట్టీలను జనావాసా లకు దూరంగా తరలించాలని కోరారు. కార్యక్ర మంలో నాయకులు లూనావత్ జగన్ నాయక్, విజయ్ నాయక్, రాములు నాయక్, నాగు నాయక్, భావ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# లోటుపాట్లకు తావుండొద్దు

- గోదావరి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- పలు అభివృద్ధి పనులపై సమీక్ష

అక్షరదర్బార్, మేడారం : ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో సమ్మక్క సారలమ్మ వన దేవత లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి గురువారం దర్శించుకున్నారు. అనంతరం మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రాలతో కలిసి మేడారం లోని హరిత హోటల్ లో మేడారం మాస్టర్ ప్లాన్, జంపన్న వాగు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, గోదావరి పుష్కరాల నిర్వహణ, వేసవికాలంలో తాగునీటి సరఫరా, సెంట్రల్ లైటింగ్, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, పలు అభివృద్ధి పనులపై జిల్లాస్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మేడారంలో మరిన్ని శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలని, భక్తులకు ప్రశాంతమైన దర్శనం కల్పించే విధంగా గద్దెల చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.

### - నాలుగు పుష్కర ఘాట్ లు

**వచ్చే ఏడాది 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని జిల్లాలోని ప్రధానమైన ఈ పుష్కర ఘాట్ ల వద్ద ప్రజల సౌకర్యార్థం పరిసరాల పరిశుభ్రతతో పాటు కనీస సదుపాయాలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. గోదావరి పుష్కరాలకు ఈ ఘాట్ వద్ద భక్తులు పుణ్య స్నానాలకు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వాహనాల పార్కింగ్, మరుగుదొడ్లు, తాత్కాలిక గదులు, షామియానాలు వంటివి పక్కాగా అందుబాటులో ఉండాలన్నారు. భక్తులకు పూర్తి స్థాయిలో పటిష్ట భద్రత కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పుష్కర ఘాట్ వద్ద మెట్లు, ఘాట్ వంటి వాటికి అవసరమైన మేర మరమ్మతులు చేయించాలని అన్నారు. ఘాట్ వద్ద ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని, రహదారికి మరమ్మతులు జరిపించాలని మంత్రి ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం జిల్లాలో నాలుగు పుష్కర ఘాట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఎండోమెంట్ అడిషనల్ కమిషనర్ సునీత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.**



## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ పెద్ది పరామర్శ

అక్షర దర్బార్ దుగ్గొండి : నర్సంపేట వార్త పత్రిక డివిజన్ ఇంచార్జ్ రడం శ్రీనివాస్ తండ్రి రడం సారయ్య (89)ఇటీవలే మరణించగా వారి దశదినకర్మ కార్యక్రమానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై సారయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షులు సుఖినే రాజేశ్వరరావు, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, కాట్ల భద్రయ్య, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్, మండల నాయకులు , పాల్గొన్నారు..



## నూతన దంపతులను ఆశీర్వదించిన నాగూర్ల

అక్షర దర్బార్, పరకాల: నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో వంగ కొమురయ్య–కవిత దంపతుల కుమార్తె వర్ష, భరత్‌కుమార్ వివాహ వేడుక గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు రుణ విమోచన సంస్థ మాజీ చైర్మన్ నాగూర్ల వెంక టేశ్వర్లు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడు వరికెల రాజు, కార్యదర్శి సురావు బాపూరావు, కోశాధికారి లోనే సతీష్‌తో పాటు కానువాల శ్యామరావు, ఇటిక్యాల నాగరాజు, నాగూర్ల సంతోష్, నాగూర్ల ధర్మారావు, పుష్కారి వినయ్ భాస్కర్, వంగ ఐలయ్య, రవీందర్ రెడ్డి పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**భూపాలపల్లిలో రెండు బైకులు ఢీ**

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: భూపాలపల్లి పట్టణంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యాదవ కాలనీకి చెందిన సురిమిండ్ల నయన్ (29) మృతి చెందాడు. మృతుడు నయన్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో మరో బైక్ వేగంగా, నిర్లక్ష్యంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు సమాచారం. తీవ్రంగా గాయపడిన నయన్‌ను ఆసుపత్రికి తరలిం చగా, చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ డి. నరేష్ కుమార్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించా లని, అధిక వేగంతో వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధ నలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. యువత స్టంట్స్, రేసింగ్ వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు.

www.aksharadarbar.com
అక్షర దర్బార్
Voice of the people

# నర్సంపేట పట్టణ అభివృద్ధే ధ్యేయం

- నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్
- పట్టణంలో వార్డు కౌన్సిలర్లతో కలిసి పర్యటన




అక్షర దర్బార్, నర్సంపేట : నర్సంపేట పట్టణాభివృద్ధి ప్రథమ కర్తవంగా తాము ముందుకు సాగుతున్నామని నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ అన్నారు. గురువారం నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు, 30వ వార్డు, 6వ వార్డుల కౌన్సిలర్లు బాణాల ప్రసన్న-శ్రీనివాస్, మాదాసి రవి, పున్నం నరసింహారెడ్డి లతో కలిసి పట్టణంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు 22, 30, 6వ వార్డులో పర్యటించి సమస్యలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. వేసవిలో తాగు నీటి కొరత రాకుండా అవసరమైన దగ్గర బోర్లు వేయించనున్నట్లు తెలిపారు. వార్డులలో డ్రైనేజీ సమస్య లేకుండా చూస్తామని, అదేవిధంగా సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు పారిశుధ్య చర్యల కోసం వార్డులో మున్సిపల్ కార్మిక సిబ్బందితో పరిష్కరిస్తామని తెలిపారు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి చెందిన స్థలంలో త్వరలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం చేయబట్టబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, వార్డు ఆఫీసర్స్ చకిలం నాగరాజు, గుగులోతు శ్రీకాంత్, వేమా సూర్యనారాయణ, మున్సిపల్ జవాన్ డేగల కుమార్, బోడ మొగిలి, ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ గంట రామిరెడ్డి, వాటెన్ సెక్షన్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్, వాటర్ లైన్మెన్ రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపెల్లి శ్రీనివాస్, కోల చరణ్, కోల వెంకటేశ్వర్లు, మైబు పాషా, కొప్పు అశోక్, పోతిరెడ్డి నరసింహారెడ్డి, గడ్డం శ్రీనివాస్, ధోని చేరాలు, కుచన రాజు, కొప్పు రాజు, పోగుల ప్రభుదాస్, బాణాల రమేష్, తాండ్ర అశోక్, మడికొండ రంజిత్, బోడ సునీల్, అనపర్తి సతీష్, గడ్డం ప్రవీణ్, అగరపు సారయ్య, తదితరులు పాల్గొన్నారు..

## మున్సిపల్ చైర్మన్ సునీల్ కు సన్మానం




అక్షర దర్బార్, పరకాల: పరకాల మున్సిపాలిటీ నూతన చైర్మన్గా ప్రమాణ స్వీకారం చేసిన పావుశెట్టి సునీల్ కుమార్ను వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మార్కెట్ అభివృద్ధి పనుల కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మార్కెట్ను సందర్శించగా, మార్కెట్ పాలకవర్గం శాలువాతో సత్కరించింది.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్చైర్మన్ మారపెల్లి రవీందర్ (బుజ్జన్న)తో పాటు పాలకవర్గ సభ్యులు భోగం కమల, బొమ్మకంటి రుద్రమదేవి, దాసరి బిక్షపతి, బుడేమె రాజయ్య, పెండ్యాల కుమారస్వామి, నల్లెల్ల కుమారస్వామి, శానం కుమారస్వామి, వైద్యుల వెంకటరాజిరెడ్డి, ఎండి రంజాన్, గాదె విజయ్ తదితరులు, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న సర్వేయర్ కు సన్మానం




అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలంలో సర్వేయర్ గా ఎర్ర ప్రగడ విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా తాహాసిల్దార్ ప్రవీణ్ కుమార్ మరియు కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా తాహాసిల్దార్ మాట్లాడుతూ సర్వేయర్ ఎర్ర ప్రగడ మండలంలోని గట్లకనిపర్తి గ్రామ శివారు నుండి వెళుతున్న ఎన్ఎచ్ రోడ్డు నిర్మాణం కొరకు త్వరగా తన సిబ్బందితో కలసి సర్వే చేసి మ్యాపింగ్ రిపోర్ట్ ఇచ్చేవారని,భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించడంలో సర్వేయర్ కీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహాసిల్దార్ ప్రభావతి,ఎమ్మార్ఐ రమేష్ బాబు,ఏఆర్ఐ రమేష్,జిపిఓ లు సత్యం, దేవేందర్, నరేష్, తులసి, రామకృష్ణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాణా ప్రతాప్ రెడ్డి



అక్షర దర్బార్ ,నర్సంపేట : మండలంలోని పాత ముగ్ధుంపురం గ్రామానికి చెందిన ననుమాస కవిత – కళాధర్ దంపతుల కుమార్తె హిమబిందు – భరత్ గౌడ్ వివాహానికి వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు కొంకిస విఘ్నేష్ , సామల ప్రవీణ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ఐఎంసీ ఫలితాల్లో సౌమ్య ప్రతిభ

అక్షరదర్బార్, మల్హర్ : డెహ్రాడూన్లోని అత్యంత ప్రతిష్టాత్మకమైన రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో చిట్యాల మండలం బౌసింగ్ పల్లి గ్రామానికి చెందిన చిందం సౌమ్య అసాధారణ ప్రతిభ కనబరిచి క్వాలిఫై అయ్యారు. తెలంగాణ స్టేట్ విభాగంలో బాలిక ఒక్కరే పాస్ కావడం, దక్షిణ భారత దేశం నుంచి ఒక బాలికగా ఈ కఠినమైన పరీక్షలో విజయం సాధించి రికార్డు సృష్టించారు. ఈ సందర్భంగా సౌమ్య తల్లిదండ్రులు చిందం భాస్కర్, చిందం హాసిని ఒక ప్రకటన విడుదల చేశారు. తమ కుమార్తె ఈ ఘనత సాధించడంలో కాటారం ఆదర్శ హై స్కూల్ ప్రిన్సిపల్ కార్తీక్ రావు పాత్ర కీలకమని పేర్కొన్నారు. విద్యార్థినిలోని ప్రతిభను గుర్తించి, ఆమె లక్ష్య సాధనకు అవసరమైన పూర్తి సహకారాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించిన కార్తీక్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

### - మనీష్ కుమార్ మ్యాథమెటిక్స్ శిక్షణ

ఆర్ఐఎంసీ పరీక్షలో అత్యంత క్లిష్టమైన గణితం విభాగంలో సౌమ్య సాధించిన విజయానికి మనీష్ కుమార్, లక్ష్య అకాడమీ అందించిన శిక్షణే ప్రధాన కారణమని వారు తెలిపారు. మనీష్ కుమార్ గణిత శాస్త్రంలో అందించిన లోతైన విశ్లేషణ, షార్ట్ కట్ మెథడ్స్ వల్లే సౌమ్య ఈ ఘనత సాధించిందని వారు కొనియాడారు.

### - దేశానికి సేవ చేయడమే లక్ష్యం..

భవిష్యత్తులో ఇండియన్ ఆర్మీలో ఉన్నత అధికారిగా దేశానికి సేవ చేయడమే తన ధ్యేయమని సౌమ్య పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలో కాటారం ప్రాంతానికి కీర్తి తెచ్చిన సౌమ్యను, ఆమెకు అండగా నిలిచిన ప్రిన్సిపల్ కార్తీక్ రావు, మనీష్ కుమార్ ను పలువురు అభినందించారు.




## విద్యుత్ శాఖ ప్రజా బాట

అక్షర దర్బార్ శాయంపేట : క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో సర్పంచ్ ఎడ్ల స్వరూప సుధాకర్ నైతృత్వంలో ర్యాలీ నిర్వహించి విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ విద్యుత్ వినియోగంపై బాధ్యతతో వ్యవహరించాలని, విద్యుత్తును సక్రమంగా వినియోగిస్తూ బిల్లులను పెండింగ్లో ఉంచకుండా సకాలంలో చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని సూచించారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ దేవేందర్ నాయక్, సబ్ ఇంజనీర్ చొక్కారావు, ఉప సర్పంచ్ నాగల గాని లక్ష్మణరావు, ఏఎల్ఎం సాగర్, స్పాట్ బిల్లర్ చిరంజీవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## నోట్ బుక్స్, పెన్నుల పంపిణీ

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండలంలోని మైలారం గ్రామంలో ఫాస్ట్ న్యూస్ రిపోర్టర్ జక్కుల శ్రీనివాస్ తమ పత్రిక మూడు వార్షికోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో కేక్ కట్ చేసి, విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా జక్కుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఫాస్ట్ న్యూస్ పత్రికను ఆదరిస్తున్న మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నూనె దివ్య– తిరుపతి, గ్రామ కార్యదర్శి రాజేందర్, ఉప సర్పంచ్ మస్కే కుమారస్వామి, వార్డ్ మెంబర్ పల్లబోయిన రాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రూల్స్ పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్

అక్షర దర్బార్, దుగ్గొండి: దుగ్గొండి మండలం మహమ్మదాపురం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ ఆరోపించారు. గురువారం విద్యార్థి సంఘాలతో కలిసి పాఠశాలను సందర్శించి మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు ఉదయం 7:55 నుంచి 9 గంటల వరకు, సాయంత్రం 4:15 నుంచి 5:15 వరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ, ఉపాధ్యాయులు సాయంత్రం 4:30కే వెళ్లిపోతున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ ఆదేశాలు పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ను కోరారు. సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఫోన్ చేసినా స్పందించలేదని చెప్పారు.

# పసుపు బోర్డు కార్యాలయంపై దాడి

- రెండో రోజూ నిలిచిన ఈ-నామ్ 2.0
- కట్టలు తెంచుకున్న రైతుల ఆగ్రహం

అక్షరదర్బార్, నిజామాబాద్: నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ–నామ్ 2.0 సాఫ్ట్‌వేర్ మొరాయించడంతో వరుసగా రెండో రోజూ విక్రయాలు స్తంభించిపోవడంతో ఆగ్రహించిన రైతులు మార్కెట్ కమిటీ కార్యాలయంపై దాడికి దిగారు. కార్యాలయ అద్దాలు, తలుపులను ధ్వంసం చేయడంతో సిబ్బంది బెంబేలెత్తిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తెచ్చిన ఈ–నామ్ 2.0 వెర్షన్‌లో సాంకేతిక లోపాలు తలెత్తడంతో తెలంగాణలోని 47 మార్కెట్లలో కొనుగోళ్లు నిలిచిపోయాయి. నిజామాబాద్ మార్కెట్‌కు బుధవారం 20 వేల బస్తాలు, గురువారం మరో 6 వేల బస్తాల పసుపు చేరుకోగా, ఆన్‌లైన్ ప్రక్రియ సాగక రైతులు పడిగాపులు కాయాల్సి వచ్చింది. అధికారులను నిలదీయగా, ఇది రాష్ట్రవ్యాప్త సమస్య అని సమాధానం రావడంతో సహనం కోల్పోయిన రైతులు విధ్వంసానికి పాల్పడ్డారు.

# జాడ లేని ఈ-నామ్ 2.0

- రెండో రోజూ అదే మొరాయింపు
- ఆన్ లైన్ విక్రయాలకు తీవ్ర అంతరాయం
- మార్కెట్ కు సరుకు తెచ్చిన రైతులకు ఇబ్బందులు



అక్షరదర్బార్, మహబూబాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ–నామ్ 2.0 నూతన వెర్షన్ సాఫ్ట్‌వేర్ లోపాలు రైతులను ఇక్కట్ల పాలు చేస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రధాన వ్యవసాయ మార్కెట్లయిన వరంగల్ ఎనుమాముల, కేసముద్రం, మహబూబాబాద్‌లలో వరుసగా రెండో రోజు కూడా ఆన్‌లైన్ కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయాయి. సాంకేతిక సమస్యల కారణంగా డిజిటల్ విధానం స్తంభించిపోవడంతో వ్యాపారులు పంట ఉత్పత్తులను కొనడానికి వెనుకంజ వేశారు. ప్రభుత్వం ముందస్తు అవగాహన లేకుండా పాత 1.0 వెర్షన్‌ను తొలగించి కొత్త విధానాన్ని అమలులోకి తేవడం విమర్శలకు దారితీస్తోంది. మార్కెట్లలో నెలకొన్న ప్రతిష్టంభనతో చేసేదేమీ లేక అధికారులు చివరకు మ్యానువల్ (పాత పద్ధతి) విధానంలో కొనుగోళ్లు చేపట్టాల్సి వచ్చింది. కేసముద్రం వంటి చోట్ల పాత పద్ధతిలోనే లావాదేవీలు నిర్వహించినట్లు అధికారులు వెల్లడించారు.

### - సమస్య మళ్లీ మొదటికి

డిజిటల్ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన తర్వాత మళ్లీ పాత పద్ధతికి వెళ్లాల్సి రావడం పరిపాలనను మళ్లీ మొదటికి తెచ్చినట్లు అయింది. అకాల్ అనే నూతన సంస్థ ప్రవేశపెట్టిన ఈ కొత్త మాడ్యూల్స్‌లో లోపాలను సరిచేయకపోవడంతోనే ఈ సమస్య తలెత్తిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంట విక్రయించడానికి వచ్చిన రైతులు గంటల తరబడి మార్కెట్లలో పడిగాపులు కాయాల్సి రావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి కూడా రోజుల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. నిజామాబాద్ వంటి చోట్ల రైతులు ఆగ్రహంతో మార్కెట్ కార్యాలయంపై దాడి చేసిన సంఘటనలు అధికారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. శుక్రవారం నాటికి ఈ సాంకేతిక సమస్యలు తొలగిపోయి ఈ–నామ్ విధానం తిరిగి గాడిలో పడే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# అదాలత్ లో బాంబు కలకలం

- ఉరుకులు పరుగులు పెట్టిన న్యాయవాదులు, కక్షిదారులు



అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండలోని వరంగల్ జిల్లా కోర్టు సముదాయంలో గురువారం బాంబు కలకలం రేగింది. కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు అజ్ఞాత వ్యక్తుల నుండి వచ్చిన ఈమెయిల్ బెదిరింపుతో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. గురువారం మధ్యాహ్నం జిల్లా కోర్టు అధికారులకు ఒక బెదిరింపు ఈమెయిల్ అందింది. కోర్టు ఆవరణలో బాంబులు అమర్చామని, అవి ఏ క్షణమైనా పేలిపోతాయని ఆ సందేశంలో పేర్కొన్నారు. దీంతో అప్రమత్తమైన కోర్టు సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.

### పోలీసుల విస్తృత తనిఖీలు

సమాచారం అందుకున్న వెంటనే హనుమకొండ పోలీసులు, ఫైర్ సిబ్బందితో కలిసి కోర్టుకు చేరుకున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా కోర్టు కార్యకలాపాలను నిలిపివేసి, లోపల ఉన్న వారందరినీ పోలీసులు బయటకు పంపించివేశారు. రంగంలోకి దిగిన బాంబు డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సభ్యులు కోర్టు గదులు, రికార్డు రూములు, పార్కింగ్ ఏరియా, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా జల్లెడ పట్టారు. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ తనిఖీలతో కోర్టు ప్రాంగణంలో ఆందోళన వాతావరణం నెలకొంది. చివరకు ఎక్కడా ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించకపోవడంతో అది 'ఉత్తుత్తి' బెదిరింపుగా పోలీసులు ధృవీకరించారు.

### - దర్యాప్తు ప్రారంభం

గతంలో కూడా ఈ కోర్టుకు ఇలాంటి బెదిరింపులు వచ్చిన దాఖలాలు ఉండటంతో, పోలీసులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్నారు. ఈమెయిల్ ఎక్కడి నుండి వచ్చింది? పంపిన వ్యక్తి ఎవరు? అనే కోణంలో సైబర్ క్రైమ్ పోలీసుల సహాయంతో విచారణ చేపట్టారు. ఈ తనిఖీల కారణంగా కోర్టు పనులకు తీవ్ర అంతరాయం కలగడంతో కక్షిదారులు ఇబ్బందులు పడ్డారు.



# రిజర్వాయర్ లోకి దూసుకెళ్లిన కారు

- యువకుడు మృతి
- స్టేషన్ ఘన్ పూర్ రిజర్వాయర్ లో ఘటన

అక్షరదర్బార్, చిల్పూర్: జనగామ జిల్లా చిల్పూర్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. స్టేషన్ ఘన్‌పూర్ రిజర్వాయర్‌లోకి కారు దూసుకెళ్లిన ఘటనలో ఒక యువకుడు నీట మునిగి ప్రాణాలు కోల్పోగా, మరొకరు గాయాలతో బయటపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిల్పూర్ మండలం దేశాయితండాకు చెందిన భూక్య పవన్, ధారావత్ చరణ్ (18) కలిసి స్విఫ్ట్ కారులో స్టేషన్ ఘన్‌పూర్ నుంచి తండాకు వస్తున్నారు. దేశాయితండా సమీపంలోని రిజర్వాయర్ కట్టపైకి రాగానే, కారు ఒక్కసారిగా అదుపుతప్పి పల్టీలు కొడుతూ నేరుగా రిజర్వాయర్ లోతైన నీటిలోకి దూసుకెళ్లింది.

### - గల్లంతైన డ్రైవర్

ప్రమాదం జరిగిన సమయంలో కారు నడుపుతున్న భూక్య పవన్ నీటిలో గల్లంతయ్యారు. కారులో ఉన్న మరో యువకుడు చరణ్ కారు అద్దాలు పగలడంతో తీవ్ర గాయాలతో బయటకు రాగలిగారు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, గజ ఈతగాళ్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా పవన్ మృతదేహం లభ్యమైంది.

### - విషాదంలో తండా

అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చేతికి అందిన కొడుకు మృతి చెందడంతో దేశాయి తండాలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేర పరిశోధనలో పోలీస్ జాగిలాల పాత్ర కీలకం

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్
- వరంగల్ కమిషనరేట్ లో నూతనంగా చేరిన భైరవ్, విరాత్ పోలీస్ జాగిలాలు



అక్షరదర్బార్, హనుమకొండ: నేర పరిశోధనలో పోలీస్ జాగిలాలు కీలకంగా నిలుస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజేన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఎనిమిది నెలలు శిక్షణ పూర్తి చేసుకున్న బీగల్ జాతి చెందిన భైరవ్, విరాట్ జాగిలాలు వరంగల్ పోలీస్ కమిషనరేట్‌కు తమ సేవలందించేందుకు నూతనంగా విధుల్లోకి చేరిన కొత్త పోలీస్ జాగిలాలను సీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ పోలీస్ జాగిలాల హ్యాండ్లర్లు కుమార స్వామి (భైరవ్ హ్యాండ్లర్), సాంబయ్య (విరాట్ హ్యాండ్లర్)లను జాగిలాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం శిక్షణ కాలంలో జాగిలాలకు నిర్వహించిన క్లిష్టతరమైన పరీక్షల్లో ఉత్తమంగా నిలిచి గోల్డ్ మెడల్ సాధించిన భైరవ్ జాగిలానికి సీపీ మెడల్ అలంకరించి హ్యాంగ్లర్లను అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ నూతన జాగిలాలు ప్రేలుడు పదార్థాలను సులభంగా పసిగడితాయని, ఈ శునకాలు చూడటానికి చిన్న అకారంలో వున్న పెద్ద జాగిలాలు వెళ్ళలేని ప్రదేశాలు, మార్గాల్లో ఈ జాగిలాలు వెళ్ళి ప్రేలుడు పదార్థాలను గుర్తిస్తాయని, ముఖ్యంగా విమానాల్లో ప్రయాణికుల సామాను భద్రపర్చే క్యాబిన్లల్లో కార్ల క్రిందకు వెళ్ళి ప్రేలుడు పదార్థాలను గుర్తించడం ఈ జాగిలాల ప్రత్యేకతని అన్నారు. గతంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నో కేసుల్లో నిందితులను గుర్తించడంతో పాటు మత్తు పదార్థాలను గుర్తించడం జరిగిందని సన్ ప్రీత్ సింగ్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు శ్రీనివాస్, రవి, ఏసీపీ సురేంద్ర,ఆపరేషన్స్ అర్ఐ సింహచలం శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ ఇంచార్జ్ ప్రభాకర్ పాల్గొన్నారు.




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915